# వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం

**4.99 లక్షల ఎంపీ నిధులతో వాటర్ ప్లాంట్**

**టేకులపల్లి,అక్టోబర్11,ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలం సుఖాలబోడు గ్రామ పంచాయతీ జేత్య తండా గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి ఎంపీ పోరిక బలరాం నాయక్ 4 లక్షల99 వేల రూపాయలతో నిధులు ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ ను శనివారం స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. అనంతరం సుఖాలబోడు




పంచాయతీ మాజీ సర్పంచ్ భూక్య గంగా బాయ్ ఎమ్మెల్యే కోరం కనకయ్య ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుమూల గ్రామాలలో తాగు నీటి సమస్య మిగతా 2 లో...

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం | 12 | అక్టోబర్ | 2025 ◆ పేజీలు : 3

- కథనంలో వచ్చిన అంశాలపై నేతల్లో సుదీర్ఘ చర్చ..
- ఆధిపత్య పోరులేదని చెప్పేందుకు ఐక్యతరాగానికి వెంపర్లు!
- కథనంపై సర్వత్ర హర్షం..



ప్రజాజ్యోతి

"గుర్తింపు"లో ఆధిపత్య పోరు?

## ప్రజాజ్యోతి కథనంతో...

# గుర్తింపు సంఘం కలవరం

**"ఎలా రాస్తావ్?" అంటూ ప్రజాజ్యోతికి ఫోన్ బెదిరింపు..**

**ఇల్లందు, అక్టోబర్ 11, ప్రజాజ్యోతి:** ప్రజాజ్యోతి దినపత్రికలో ప్రచురితమైన "గుర్తింపులో ఆధిపత్య పోరు" అనే కథనం సింగరేణి గుర్తింపు సంఘంలో కలవరం రేపిందనే చెప్పొచ్చు. వ్యక్తులను కాకుండా సంఘంలో నెలకొన్న ఆధిపత్య పోరు వల్ల కార్మిక సమస్యలు, హక్కులు మరుగున పడుతున్నాయనే వాస్తవాన్ని ప్రస్తావించడమే ప్రజాజ్యోతి కథన ఉద్దేశం. అయితే ఆ అంశాల్ని పరిగణలోకి తీసుకోకుండా, ఏకపక్షంగా ఆలోచించడం పట్ల పలు వర్గాల కార్మికులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. దీంతో ప్రజాజ్యోతి కథనంలో ప్రస్తావించిన అంశాలపై ఆ సంఘ నేతలు సుదీర్ఘ చర్చలు జరిపినట్లు సమాచారం. ముఖ్యంగా సంఘంలో ఆధిపత్య పోరు లేదని, అందరూ ఐక్యంగా ఉన్నారనే భావాన్ని చాటేందుకు వెంపర్లు ఆడుతున్నట్లు తెలుస్తోంది. మరోవైపు, ప్రజాజ్యోతి కథనంలోని అంశాలపై అనేక మంది కార్మికులు, మాజీ కార్మికులు, సామాజిక వర్గాలు హర్షం వ్యక్తం చేయడం గమనార్హం.

### "కథనం ఎలా రాస్తావ్!"

ఎంతో చరిత్ర ఉన్న కార్మిక సంఘం గురించి ప్రజాజ్యోతి కథనం ఎందుకు రాశావని, కొందరు అసహనంతో ఇల్లందు ప్రజాజ్యోతి ప్రతినిధికి ఫోన్ చేసినట్లు సమాచారం. అయినప్పటికీ, కార్మికుల అంతర్గత చర్చలకు దారితీసిన కథనం చుట్టూ సింగరేణి ప్రాంతంలో చురుకైన స్పందన కనిపిస్తోంది.



# అసాధ్యాన్ని... సాధ్యం చేసిన అధికారులు



**మావోయిస్టు ప్రభావిత ప్రాంతంలో కలెక్టర్ పర్యటన**

**ఇంద్రావతి నది ఒడ్డుకు చేరుకున్న జిల్లా కలెక్టర్ ,సీఈఓ**

**చర్ల, అక్టోబర్ 12:(ప్రజా జ్యోతి ):** తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ బీజాపూర్ కలెక్టర్ సంబిత్ మిశ్రా జిల్లా పంచాయతీ సిఇఒ నమ్రతా చౌబే అసాధ్యాన్ని సాధ్యం చేస్తూ తెలియని ప్రాంతంలో అడుగు పెట్టిన మొదటి అధికారులు అయ్యారు. బీజాపూర్ జిల్లాలోని భైరామ్ గఢ్ బ్లాక్ లోని ఇంద్రావతి నదికి అవతల ఉన్న మారుమూల గ్రామమైన బెల్నార్ కు ఇద్దరు అధికారులు ఐదు కిలోమీటర్లు నడిచి ఉప్పొంగుతున్న నదిని దాటుతూ ప్రాణాలను పణంగా పెట్టారు. బెల్నార్ గ్రామంలో కొత్తగా ఏర్పాటు చేసిన నవీన సురక్ష శిబిరాన్ని ఇద్దరు అధికారులు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన భద్రతా మిగతా 2 లో...

# మావోయిస్టుల డంప్ స్వాధీనం

**పేలుడు పదార్థాలు , కుక్కర్లు , మందులు స్వాధీనం**

**చర్ల, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి ):** తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ గరియాబంద్ లో నక్సలిజంపై పోరాటంలో పోలీసులు సి ఆర్ పీ ఎఫ్ భారీ విజయాన్ని సాధించాయి. భద్రతా దళాలు మరోసారి నక్సలైట్ ల కుట్రను భగ్నం చేశాయి. గరియాబంద్ జిల్లాలోని శోభా పోలీస్ స్టేషన్ పరిధిలోని రక్షపత్ర గ్రామ అటవీ ప్రాంతంలో పోలీసులు సి ఆర్ పీ ఎఫ్ సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్ లో పెద్దమొత్తంలో పేలుడు పదార్థాలు, కుక్కర్లు, ఎలక్ట్రిక్ స్విచ్ లు, టాబ్లెట్లు, ఇంజెక్షన్లు మందులు స్వాధీనం చేసుకున్నాయి.



ఈ ప్రాంతం జిల్లా ప్రధాన కార్యాలయానికి దక్షిణంగా దాదాపు 70 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇక్కడ మావోయిస్టుల ఉదంటి ఏరియా కమిటీ పోలీసు బృందాలకు గ్రామస్తులకు హాని కలిగించే ఉద్దేశ్యంతో ఐ ఈ డి లను తయారు చేయడానికి పేలుడు పదార్థాలను పారవేసింది. నివేదికల ప్రకారం శనివారం ఒక ఇన్ఫార్మర్ నుండి సమాచారం అందుకున్న తర్వాత, గరియాబంద్ జిల్లా పోలీసు దళానికి చెందిన ఆపరేషన్ టీం ఈ –30, బి డి ఎస్ బృందం మిగతా 2 లో...

# నిషేధిత గంజాయి పట్టివేత

- 111 ప్యాకెట్లలో రూ.1.11 కోట్ల విలువైన 222 కేజీలు

**అశ్వారావుపేట, అక్టోబర్ 11, ప్రజాజ్యోతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నానికి చెందిన పంగి శీను నుంచి మహారాష్ట్ర రాష్ట్రంలోని నాగపూర్ ప్రాంతానికి చెందిన ఇంతియాజ్ కు చేరవేసేందుకు అక్రమంగా తరలిస్తున్న 222 కేజీల నిషేధిత గంజాయిని అశ్వారావుపేట పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సర్కిల్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు తెలిపిన వివరాలు ప్రకారం అశ్వారావుపేటలోని జంగారెడ్డిగూడెం రోడ్డులో శని




వారం ఉదయం నమ్మదగిన సమాచారం మేరకు కొత్తగూడెం టాస్క్ ఫోర్స్, అశ్వారావుపేట పోలీస్ సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేస్తుండగా షిఫ్ట్ డిజైర్ కారు ఎపి 09 బివి 5868 నంబర్ గల కారులో హైదరాబాద్ కు చెందిన ఉంగరాల సరీన్ కుమార్ బెల్లంపల్లికి చెందిన బాబర్ ఖాన్ అను ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోతుండగా వారిని వెంబడించిన పోలీసులు కారును తనిఖీ చేయగా 111 ప్యాకెట్లలో 222 కేజీల నిషేధిత గంజాయిని మిగతా 2 లో...

## అసాధ్యాన్ని సాధ్యం చేసిన అధికారులు

(మొదటి పేజీ తరువాయి...)

సిబ్బందితో సమావేశమై, వారిని ప్రోత్సహించి ఆ ప్రాంత భౌగోళిక పరిస్థితుల గురించి చర్చించారు. ఈ ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం నిబద్ధతను తెలియజేయడానికి గ్రామస్తులతో కూడా ఆయన సమావేశమయ్యారు ప్రభుత్వ పథకాల గురించి వారికి తెలియజేసారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని వారిని ప్రోత్సహించారు. బెల్నార్ లో భద్రతా శిబిరం ఏర్పాటు చేయడం వల్ల నియాద్ నెలా నార్ పథకం కింద ఉన్న గ్రామాలలో అభివృద్ధి వేగవంతం అవుతుంది అని ప్రభుత్వ పథకాలు ఇప్పుడు ఈ ప్రాంతాలకు సులభంగా అందుబాటులోకి వస్తాయి అని అన్నారు .దీని వలన మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వ పథకాల నుండి ప్రయోజనం పొందగలుగుతారు అని అన్నారు .తనిఖీ సందర్భంగా కలెక్టర్ సంబిత్ మిశ్రా జిల్లా పంచాయతీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నమ్రతా చౌబే గ్రామస్తులను ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (ప్రధాన మంత్రి గృహ పథకం) కింద గ్రామీణాభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని శాశ్వత పైకప్పులతో కూడిన ఇళ్ళు నిర్మించుకోవాలని ప్రోత్సహించారు. కొత్త అంగన్ వాడీ భవనం నిర్మాణం స్థానిక పిల్లలకు పోషకాహారం ప్రాథమిక విద్యను బాగా అందిస్తుంది అని అన్నారు .ఈ కార్యక్రమం లో జనపద్ పంచాయతీ సీఈఓ, తహసీల్దార్ వివిధ విభాగాల అధికారులు హాజరయ్యారు.

## నిషేధిత గంజాయి పట్టివేత

(మొదటి పేజీ తరువాయి...)

ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. నిందితులైన ఉంగరాల సరీన్ కుమార్, బాబర్ ఖాన్ లను విచారించగా విశాఖపట్నంనికి చెందిన పంగి శీను వద్ద నుండి రూ. 4 లక్షల రూపాయలకు గంజాయిని కొనుగోలు చేసి మహారాష్ట్ర రాష్ట్రం నాగపూర్ కు చెందిన ఇంతియాజ్ కు అధిక ధరకు అమ్మేందుకు తరలిస్తున్నట్లు ఒప్పుకున్నారన్నారు. ఈ అక్రమ రవాణాకు సరిన్ కుమార్ స్నేహితులైన హైదరాబాద్ కు చెందిన ఫిరోజ్, సంతోష్‌లను ఒక వాహనం ద్వారా తమ వాహనానికి ముందు పైలెట్ వాహనంగా పెట్టుకున్నట్లు కూడా అంగీకరించారు. పట్టుబడిన నిందితులపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి గంజాయికి ఉపయోగించిన వాహనం షిఫ్ట్ డిజైర్ ను నిందితులు ఉపయోగించిన సెల్ ఫోన్లు,జియో రూటర్ రూ.4వేల రూపాయలు నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు. పరారీలో ఉన్న నిందితులను త్వరలోనే అరెస్టు చేస్తామన్నారు. గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వాహనాన్ని చాటచక్కంగా పట్టుకున్న పోలీసు అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ అభినందించినట్లు తెలిపారు. ఈ వాహన తనిఖీలలో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమాకాంత్ ఎస్ ఐ లు ప్రవీణ్ రామారావు అశ్వారావుపేట ఎస్ ఐ రామ్మూర్తి పలువురు సిబ్బంది పాల్గొన్నట్లు పేర్కొన్నారు.

## వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం

(మొదటి పేజీ తరువాయి...)



ఉండకూడదని, ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ ఎంపీ నిధులతో జైత్య తండాలో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగినది. పట్టణాల దీటుగా పల్లెలు ఉండాలని ఒక మంచి ఆలోచనతో గ్రామాలను అభివృద్ధి పరుచుకుంటూ,అభివృద్ధి బాటలో కాంగ్రెస్ పార్టీ పయనిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూక్యా గంగ బాయి,నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూక్యా దళ్సింగ్ నాయక్,ఎస్ఐ రాజేందర్,గ్రామ పెద్దలు కస్నా నాయక్,మలోత్ బిక్య,కిషన్ ,హరి,రవి,దేవ,రామ ,జగపతి బాబు,రాందాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## మావోయిస్టుల డంప్ స్వాధీనం

(మొదటి పేజీ తరువాయి...)

సి ఆర్ పీ ఎఫ్ యొక్క 65వ బెటాలియన్ కు చెందిన యంగ్ ప్లాటూన్ సంయుక్త బృందం రక్షపత్ర, కోసంబుధ , భలుపాని అటవీ కొండ ప్రాంతాలలో శోధన ఆపరేషన్ నిర్వహించింది. శోధన సమయంలో బి డి ఎస్ బృందం ఒక చెట్టు దగ్గర రాళ్ల కింద అనుమానాస్పద డంప్ ను కనుగొంది. తవ్విన తర్వాత, వారు సురక్షితంగా దాచిన పేలుడు పదార్థాలు, కుక్కర్లు, వైద్య సామాగ్రి మందులను స్వాధీనం చేసుకున్నారు. నక్సలైట్ల ప్రణాళికలను అడ్డుకోవడంలో ఈ స్వాధీనం ఒక పెద్ద ముందడుగు అని పోలీసులు చెబుతున్నారు. ఆపరేషన్ కొనసాగుతోంది నక్సలైట్ కార్యకలాపాలను నివారించడానికి చుట్టుపక్కల అటవీ ప్రాంతాలలో భద్రతా బలగాలు సోదాలు నిర్వహిస్తున్నారు.

# ప్రజల అవసరాలకు అండగా లైన్స్ క్లబ్

- **లైన్స్ క్లబ్ ఆఫ్ చర్ల హెల్పింగ్ హాండ్స్ నూతన కమిటీ ఎన్నిక**









**చర్ల, అక్టోబర్ 11:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో శనివారం రైతు వేదికలో లైన్స్ క్లబ్ ఆఫ్ చర్ల హెల్పింగ్ హాండ్స్ నూతన కమిటీ ఎన్నిక జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మదన్ మోహన్ , శివప్రసాద్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో లైన్స్ క్లబ్ చర్ల మండలంలో ఉండేదని లైన్స్ క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామని కొన్ని కారణాలవల్ల చర్ల మండలంలో లైన్స్ క్లబ్ కొత్త కమిటీ ఏర్పాటు ఆలస్యమైందని మరలా కొత్తగా 28 మంది సభ్యులతో చర్ల మండలంలో లైన్స్ క్లబ్ ఆఫ్ చర్ల హెల్పింగ్ హాండ్స్ తో మీ ముందుకి సేవ చేయడానికి వస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరం ఆపదలో ఉన్న వారికి తమ వంతు సాయం చేసేలాగా ఆలోచన చేయాలని మనిషికి పుట్టుక మరణం సహజమని కానీ ఆ రెండిటి మధ్యలో మనము ఏదైతే చేస్తామో అదే మన కీర్తిని పెంచుతుందని ఆపదలో ఉన్న వారికి సహాయం చేసినట్లయితే మనకు సంతృప్తినిస్తుందని అన్నారు . ఆపదలో ఉన్నవారికి ఆదుకుంటానికి లైన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముందు ఉంటుందని అన్నారు. ఈ లైన్స్ క్లబ్ ద్వారా చాల కార్యక్రమాలు అనేక చోట్ల జరుగుతున్నాయని చర్ల మండలంలో కూడా నూతనంగా కమిటీ ఎన్నికైన సందర్భంగా మండలంలో ప్రజల అవసరాలకి నిమిత్తం సహాయం చేసేందుకు మేము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని మా సహాయ సహకారాలు కూడా ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా కొత్త కమిటీ సభ్యులను పరిచయం చేసి వారి విధి విధానాలను వారికి తెలియజేయడం జరిగినది. చర్ల మండలంలో ఆపదలో ఉన్నవారికి లైన్స్ క్లబ్ ఆఫ్ చర్ల హెల్పింగ్ హాండ్స్ ఒకటే గుర్తుకు రావాలని ఆ విధంగా నూతనంగా ఏర్పాటు చేసిన కమిటీ వారు పనిచేయాలని పేదలను ఆదుకోవాలని తెలియజేశారు. రాబోయే రోజుల్లో మండలానికి అవసరమయ్యే విధంగా ప్రణాళికలు రూపొందించాలని కొత్తగా ఎన్నికైన ప్రెసిడెంట్ కిరణ్ కి సూచించారు. మెడికల్ క్యాంపులు, కళ్లదానం ఇలా సమాజానికి ఏదైతే అవసరం అవుతుందో వాటిపైన అవగాహన కలిగించే విధంగా ప్రణాళికలను రూపొందించుకోవాలని కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులకు సూచించడం జరిగినది. కొత్తగా ఏర్పడిన కమిటీలో మహిళలు కూడా ఉండటం చాలా ఆనందకరమైన విషయమని రాబోయే రోజుల్లో కూడా మరింత మంది మహిళలను లైన్స్ క్లబ్ ఆఫ్ చర్ల హెల్పింగ్ హాండ్స్ సభ్యులుగా చేరెందుకు కృషి చేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ కే శ్రీనివాసరావు, ఎడవల్లి కృష్ణ, కే సత్యనారాయణ, గంద్ర ఓలేటి, కోటేశ్వరరావు, ఎం ప్రభాకర్ రెడ్డి, రవీందర్ రావు, కే సతీష్ కుమార్, లయన్స్ క్లబ్ ఆఫ్ చర్ల అద్యక్షుడు గుబ్బల నాగ కిరణ్, కార్యదర్శి ఆవుల శివప్రసాద్, కోశాదికారి గుమ్మడి హరికృష్ణ, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ చింతల రాంబాబు, సెంకండ్ వైస్ ప్రెసిడెంట్ ఎడారి సాంబశివరావు, సహాయ కార్యదర్శి ఎలిపె సామ్యేల్ రాజ్, జిఎంటి కో ఆర్డినేటర్ చెరుకూరి శ్రీకర్, జిఈటి ఆర్డినేటర్ కూసం కుసుమాకర్, జిఎల్టి కో ఆర్డినేటర్ అమరవరపు రాంప్రసాద్, జి ఎస్ టి కో ఆర్డినేటర్ పోలిన సతీష్‌కుమార్, ఎల్ సి ఐ ఎఫ్ కో ఆర్డినేటర్ నడింపల్లి సుధాకర్, ఎడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గుడిమెట్ల మురళీధర్ రెడ్డి, లైన్ టామిర్ ఎం సన్యాసి నాయుడు, టైల్ ట్విస్టర్ కోలపూడి సన్నీ కుమార్ పాల్గొన్నారు.

## బీసీలను మభ్యపెట్టె కాంగ్రెస్ పార్టీని ఓడించండి



**గుండాల. ప్రజాజ్యోతి 11.** బీసీలను మభ్యపెట్టె కాంగ్రెస్ పార్టీని స్థానిక సంస్థల్లో ఓడించాలని టిఆర్ఎస్ నాయకులు గడ్డం వీరన్న అన్నారు బీసీలను మోసం చేసేందుకే వివిధ కారణాలను చూపిస్తూ మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుందని ప్రజలు దీని గమనిస్తూనే ఉన్నారన్నారు జీవో నెంబర్ 9 సాధ్యం కాదని తెలిసిన జీవోను తీసుకొచ్చి 42 శాతం ఇచ్చినట్లు చూపించే ప్రయత్నం చేస్తుందన్నారు కాంగ్రెస్ పార్టీ అడ్డదారిన చట్ట విరుద్ధ జీవోలను తీసుకొచ్చి ప్రజలను గందరగోళ పరుస్తుందని ఆయన విమర్శించారు 42 శాతం రిజర్వేషన్ తీసుకొచ్చాకనే స్థానిక సంస్థలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు

## ఐఈడి పేలి జవాన్ కి గాయాలు





**చర్ల, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి):** తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్ గఢ్ లో శనివారం బీజాపూర్ లోని తడపల్లా ప్రాంతంలో నక్సలైట్లు అమర్చిన ఐ ఈ డి పేలుడులో కోబ్రా బెటాలియన్ 206 యొక్క టీమ్ నంబర్ 11కి చెందిన హెడ్ కానిస్టేబుల్ (జి డి ) దీపక్ డ్యూల్ గాయపడ్డాడు. ప్రథమ చికిత్స అందించిన తర్వాత ఇతర సైనికులు గాయపడిన సైనికుడిని వెంటనే బీజాపూర్ ఆసుపత్రికి తరలించారు. అతనికి చికిత్స కొనసాగుతోంది. బీజాపూర్ పోలీసు సూపరింటెండెంట్ ఈ సంఘటనను ధృవీకరించారు. కోబ్రా బెటాలియన్ 206 నుండి వచ్చిన సైనికులు ఉదయం తడపల్లా సమీపంలో కొత్తగా స్థాపించబడిన ఎఫ్ ఓ బి (ఫార్వర్డ్ ఆపరేటింగ్ బేస్) శిబిరం సమీపంలో ఏరియా డామినేషన్ డెప్త్ ప్రొటెక్షన్ డ్యూటీలో ఉన్నారు. శనివారం ఉదయం 8 గంటల ప్రాంతంలో, నక్సలైట్లు అమర్చిన ఐ ఈ డి పేలుడులో దీపక్ డ్యూల్ గాయపడ్డాడు. సంఘటన జరిగిన వెంటనే భద్రతా దళాలు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి గాయపడిన సైనికుడిని తక్షణ వైద్య సహాయం అందించడానికి తరలించారు. ప్రస్తుతం సైనికుని ఆరోగ్యం నిలకడగా ఉందని తెలియచేసారు ఆ ప్రాంతంలో శోధన ఆపరేషన్ ముమ్మరం చేసారు .

# డిగ్రీ ఫస్ట్ ఇయర్ విద్యార్థులపై ఫీజుల భారం తగ్గించాలి

- ప్రభుత్వం తగ్గించకపోతే ఆందోళనలకు సిద్ధం
- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్




**భద్రాచలం,అక్టోబర్ 11,ప్రజాజ్యోతి :** డిగ్రీ కోర్సుల మొదటి సెమిస్టర్ విద్యార్థులకు ప్రభుత్వం భారీగా పెంచిన వివిధ రకాల ఫీజులను తక్షణమే తగ్గించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్ డిమాండ్ చేశారు. పట్టణంలోని ఆ సంఘం కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. డిగ్రీ కోర్సుల 2025–26 ప్రవేశాలు పొందిన ఫస్ట్ ఇయర్ విద్యార్థులపై ప్రభుత్వం ఫీజులను భారీగా పెంచి పేద విద్యార్థులపై భారాన్ని మోపిందని ఆయన అన్నారు. గతంలో ఒక్కో విద్యార్థి రిజిస్ట్రేషన్ ఫీజు 80 రూపాయలు ఉండగా ఇప్పుడు 1200 రూపాయలకు పెంచారని తెలిపారు. అలాగే రికగ్నిషన్ ఫీజు 400 నుండి 800 కు, ఐయూడీఎఫ్ ఫీజు 60 నుండి 300 కు, ఎస్ డబ్ల్యుఎఫ్ ఫీజు 50 నుండి 200 కు పెంచారని వివరించారు. పరీక్ష ఫీజు మాత్రం యధావిధిగా 750 రూపాయలుగానే కొనసాగిస్తున్నారని చెప్పారు. మొత్తంగా గతంలో ఒక్కో విద్యార్థి 1340 రూపాయలు మాత్రమే చెల్లించేవారని, ఇప్పుడు అన్ని ఫీజులు కలిపి 3250 రూపాయలు చెల్లించాల్సి వస్తోందని తెలిపారు. అంటే గతంతో పోలిస్తే 1910 రూపాయలు అదనపు భారం విద్యార్థులపై పడుతోందని ఆయన పేర్కొన్నారు. ఇంత భారీగా పెంపుతో విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, పేద విద్యార్థులు ఈ ఫీజులు చెల్లించడం సాధ్యం కాదని కొప్పుల రవీందర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే పునరాలోచించి ఫీజు భారం తగ్గించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాము, కృష్ణ, కుమార్, సాయి, మధు తదితరులు పాల్గొన్నారు

## పీఎం ధన్-దాన్యా కృషి పథకాన్ని ప్రారంభించిన - మోడీ



**టేకులపల్లి,అక్టోబర్ 11, ప్రజాజ్యోతి :** కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న ధన– ధాన్య కృషి యోజన పథకాన్ని ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ప్రారంభించారు. ప్రధాన మంత్రి ధన్–ధాన్య కృషి యోజన పథకాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిఏసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని మార్కెట్ కమిటీ, సొసైటీలల్లో ఈ పథకంపై అవగాహన సదస్సులు నిర్వహించి, వర్చువల్‌గా ప్రధాని సందేశాన్ని ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా ప్రత్యక్ష ప్రసారాన్ని బేతంపూడి సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్రావు ఆధ్వర్యంలో సొసైటీ డైరెక్టర్లు, రైతులు వీక్షించారు. ఆరేళ్ల పాటు కొనసాగే ఈ పథకంలో దేశంలో పంటల ఉత్పాదన, సాంద్రత,రుణపరపతి తక్కువగా ఉన్న జిల్లాలను ఎంపిక చేశారు. వ్యవసాయ రంగ,పశుసంవర్ధక, మృత్స్య ఆహార ప్రాసెసింగ్ ప్రాజెక్టు 2025–26లో దేశవ్యాప్తంగా 100 జిల్లాలు ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు అయిన ఉల్లోజి ఉదయ్ , భుక్య బాలాజీ , దోర్నాల విజయ్ మోహన్ రావు , సంఘ రైతులు, సంఘ సిబ్బంది.ఐఎఫ్ ఎఫ్ సి ఓ కంపెనీ వారి తరుపున కందుల ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా గోవుల రవాణా... పోలీసులు పట్టివేత



**భద్రాచలం ,అక్టోబర్ 11,ప్రజాజ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో టమాటా ట్రైలర్‌లో గోవులను అక్రమంగా రవాణా చేస్తూ వస్తున్న వాహనాన్ని పోలీసులు పట్టుకున్నారు. వివరాల ప్రకారం, భద్రాచలం పరిధిలో టమాటా ట్రేలతో వస్తున్న ఒక వాహనాన్ని పోలీసులు అనుమానాస్పదంగా భావించి ఆపి తనిఖీ చేయగా, అందులో 31 గోవులు ఉన్నట్లు గుర్తించారు. వాటిలో ఒక గోవు మృతిచెందినట్లు గుర్తించగా, మిగిలిన 30 గోవులను రక్షించి పాల్వంచలోని అన్నపూర్ణ గోశాలకు తరలించారు. ఈ ఘటనలో ఒడిశా రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ జరుపుతున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## భద్రాచలం పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ చేరికలు



**భద్రాచలం ,అక్టోబర్ 11,ప్రజాజ్యోతి :** భద్రాచలం బస్టాండ్ ఎదురుగా ఉన్న చర్ల వెంకటాపురం, దుమ్ముగూడెం ప్రాంతాలకు చెందిన సుమారు ఎనభైమంది ఆటో, టాటా మ్యాజిక్ డ్రైవర్లు గజ్జల రవి, జగన్, రామకృష్ణ, అశోక్, అనిల్, సుధాకర్, నాగేంద్ర, వెంకటేశ్వర్లు తదితరులు శనివారం కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగంలో ఘనంగా చేరారు.ఈ చేరిక కార్యక్రమం భద్రాచలం పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మరియు రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య నూతన సభ్యులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి పని చేస్తోంది. అభివృద్ధి పట్ల చూపుతున్న కట్టుబాటు మాకు నచ్చింది. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ముందుండే పార్టీతో కలవడం గర్వంగా ఉంది" అని తెలిపారు.ముందుగా కాంగ్రెస్ నాయకుడు తమ్మల్ల వెంకటేశ్వర్లు ఆటో యూనియన్ సభ్యులతో చర్చలు జరిపి, వారందరి ఏకాభిప్రాయంతో ఈ చేరిక కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పరిమి శ్రీనివాసరావు, కొలపూడి అమృత వరుణ్, వాసిరెడ్డి సాంబశివరావు, శీలం రామ్మోహన్ రెడ్డి, బత్తుల సాంబయ్య, కాపుల శ్రీను–యేసు, దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు వీరమాచనేని వినీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరుగురు మావోయిస్టులు అరెస్ట్



**చర్ల, అక్టోబర్ 11:(ప్రజా జ్యోతి ):** తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ దంతెవాడ లో నక్సలైట్ నిర్మూలన ప్రచారంలో భాగంగా భద్రతా దళాలు ఒక ప్రధాన ఆపరేషన్‌లో భాగంగా దంతేవాడ జిల్లాలోని బర్సూర్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో నక్సలైట్లు అమర్చిన ప్రెజర్ ఐ ఈ డి ని స్వాధీనం చేసుకున్నారు. బాంబు నిర్వీర్య దళం దానిని అక్కడికక్కడే సురక్షితంగా నిర్వీర్యం చేసింది. ఈ ఆపరేషన్‌లో ఐదుగురు పురుష అనుమానితులు ఒక మహిళాతో సహా మొత్తం ఆరుగురు నక్సలైట్లను అరెస్టు చేశారు.నివేదికల ప్రకారం, మంగనార్ రోడ్డు సమీపంలో కొంతమంది అనుమానాస్పద వ్యక్తులు ఐ ఈ డి అమర్చాలని ప్లాన్ చేస్తున్నారని పోలీసులకు ఒక ఇన్ఫార్మర్ నుండి సమాచారం అందింది. ఈ సమాచారం మేరకు, ఇన్స్పెక్టర్ సంజయ్ ఉర్సా నేతృత్వంలోని డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జితేంద్ర కుంభకర్ బర్సూర్ పోలీస్ స్టేషన్, డి ఆర్ జి , సి ఆర్ పీ ఎఫ్ నుండి సంయుక్త దళం సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పోలీసు బృందాన్ని చూసి సంఘటనా స్థలంలో ఉన్న ఆరుగురు అనుమానాస్పద వ్యక్తులు దాక్కునేందుకు ప్రయత్నించారు. వారిని చుట్టుముట్టి అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వారు నక్సలైట్ కార్యకలాపాలలో పాల్గొన్నట్లు అంగీకరించారు.అరెస్టు చేసిన నిందితులు అనిల్ అలియాస్ కచాను సలాం, నేండు వయా, మర్దపాల్ పోలీస్ స్టేషన్ కొండగావ్ – దుడ్మా నాలా ,ఐ ఈ డి పేలుడు, గుఫాపారా తోడ్మా ఊచకోతలు, టవర్ దహనం, 2019 పోలీసు–నక్సలైట్ ఎన్‌కౌంటర్‌తో సహా అనేక నక్సల్ సంఘటనలలో పాల్గొన్నాడు. జమున అలియాస్ జయమతి మాండవి, పడ్నార్ నివాసి, బర్సూర్ పోలీస్ స్టేషన్ (బీజాపూర్),సన్ను రామ్ కశ్యప్, థానా మాలేవా (బస్తర్), మనీష్ కశ్యప్, కహచనార్ నయాపరా, పోలీస్ స్టేషన్ మాలేవాహి , హరి రామ్ కశ్యప్, కహచనార్ కలేపారా, పోలీస్ స్టేషన్ మాలేవాహి బస్తర్, సులారం కశ్యప్, నివాసి కహచనార్ పటేలపారా, థానా మాలేవాహి.స్వాధీనం చేసుకున్న పదార్థాలు 5 కిలోల లైవ్ ప్రెజర్ ఐ ఈ డి , పార, సాబెర్ ఇతర నక్సలైట్ పదార్థాలు పోలీసులకు హాని కలిగించే ఉద్దేశ్యంతో మంగనార్ రోడ్డులో ఐఈడీని అమర్చినట్లు అరెస్టయిన నిందితులు అంగీకరించారు. స్వాధీనం చేసుకున్న పేలుడు పదార్థాలను భద్రతా ప్రమాణాల ప్రకారం నిర్వీర్యం చేశారు.పోలీస్ స్టేషన్ బర్సూర్‌లోని నిందితులందరిపై క్రైమ్ నంబర్ 13/2025 సెక్షన్ 61(2)(a), 190, 191(2) ఇండియన్ పీనల్ కోడ్ (BNS) మరియు పేలుడు పదార్థాల చట్టంలోని సెక్షన్ 4, 5 కింద కేసు నమోదు చేయబడింది అరెస్టు చేసిన నిందితులను కోర్టు ముందు హాజరుపరిచారు.నక్సలిజాన్ని నిర్మూలించడానికి దక్షిణ బస్తర్ దంతేవాడ జిల్లా పోలీసులు నిరంతర ప్రచారం నిర్వహిస్తున్నారు అని ఈ ప్రాంతంలో శాంతి భద్రతలను కాపాడటానికి ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలు జరిగినట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పోలీసు యంత్రాంగం పౌరులకు విజ్ఞప్తి చేసింది.

### ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా

## భద్రాచలంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ







**భద్రాచలం, అక్టోబర్ 10,ప్రజాజ్యోతి :** ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా భద్రాచలంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో మెగా అవగాహన ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలీలో సిఆర్పిఎఫ్ 141 బెటాలియన్ అధికారులు, బలగాలు పాల్గొన్నారు. భద్రాచలం సిఆర్పిఎఫ్ క్యాంప్ నుండి కాలేజ్ సెంటర్ వరకు నినాదాలతో ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ మదన్మోహన్ మాట్లాడుతూ, ప్రస్తుతం సమాజంలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు చిన్న చిన్న విషయాలకే ఒత్తిడికి (స్ట్రెస్) గురవుతున్నారని, దాంతో మానసిక ఆరోగ్యం దెబ్బతింటోందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఒత్తిడి కారణంగా అనేక మరణాలు, ఆత్మహత్యలు జరుగుతున్నాయన్నది ఆందోళనకరమని పేర్కొన్నారు. ప్రజల్లో మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంచి, సానుకూల దృక్పథాన్ని కలిగించేందుకు ప్రపంచ వ్యాప్తంగా లయన్స్ క్లబ్ లు ర్యాలీలు, సమావేశాలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని ఆయన వివరించారు. ఈ ర్యాలీ ప్రజలను మానసికంగా ప్రశాంతంగా ఉంచేందుకు, జీవితాన్ని సానుకూలంగా చూడటానికి ప్రేరణనిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 141 సిఆర్పిఎఫ్ బెటాలియన్ సెకండ్ ఇన్ కమాండెంట్ రాజేష్ యాదవ్, డాక్టర్ రాజశేఖర్ (పిల్లల వైద్య నిపుణులు), కమల (లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు, భద్రాచలం), సతీష్, కురిచేటి శ్రీనివాసరావు, సిద్ధారెడ్డి (లయన్స్ క్లబ్ సెక్రటరీ) ,చల్లగుళ్ళ నాగేశ్వరరావు ,హరిచంద్ర నాయక్ ,రంగారెడ్డి ,గాదె మాధవరెడ్డి ,రంజిత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు